నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
28 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల




# దేనికైనా రె'ఢీ'!!

- ఇక్కడ వైఎస్ఆర్ బిడ్డను, ఎవరికీ భయపడను
- నాడు జగనన్న కోసం కష్టపడి పని చేశా
- నా బిడ్డలను సైతం పక్కన పెట్టి నా రక్తం, చెమటను దారపోశా
- నేడు వారే నాపై మూకుమ్మడిగా మాటల దాడి
- రాజన్న ఆశయాలకు జగనన్న తూట్లు పొడిశాడు
- ఏపీలో రాజన్న రాజ్యం స్థాపించడమే నా ధ్యేయం
- వైఎస్ఆర్ పార్టీలో ఇప్పుడు వైఎస్ఆర్ లేడు, అందుకే ఏపిలో అడుగు పెట్టా
- కాంగ్రెస్‌తోనే దేశం సుభిక్షం, రాష్ట్రం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం
- జిల్లా కార్యకర్తల సమావేశంలో ఏపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పాలనలో నీటి ప్రాజెక్టులు సర్వనాశనం
- గుండ్లకమ్మ ప్రాజెక్టును రాష్ట్ర, జిల్లా నేతలతో కలిసి పరిశీలన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేను దేనికైనా రె'ఢీ', ఎవరికీ భయపడను, మీ బెదిరింపులకు అసలు బెదరను, ఇక్కడ ఉంది వైఎస్ఆర్ బిడ్డను అని ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను సూటిగా హెచ్చరించారు. నాడు జగనన్న కోసం కష్టపడి పని చేశా, నా బిడ్డలను సైతం పక్కన పెట్టి రక్తం, చెమటను దారపోశా, కానీ నేడు వారే నాపై మూక్కుమ్మడి మాటల దాడి చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. శనివారం నగర పరిధిలోని విష్ణుప్రియ కన్వెన్షన్‌లో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొని మాట్లాడారు. ముందుగా జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డితో పాటు జిల్లా ముఖ్య నేతలు, ఇన్‌చార్జ్‌లు షర్మిలాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో



నేతలు, కార్యకర్తలకు భవిష్యత్తు కార్యచరణపై దిశా నిర్ధేశం చేశారు. షర్మిల మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అంటే నేను కొత్త అర్ధం పలుకుతోందన్నారు. ఇప్పుడు వైఎస్ఆర్ కాదు. వై - అంటే వైవీ సుబ్బారెడ్డి, ఎస్ - అంటే సాయి రెడ్డి, ఆర్ - అంటే రామకృష్ణారెడ్డిగా

మిగతా 3లో





# దర్శి అభివృద్ధి శూన్యం

11 లో...

- హామీల అమలలో నేతలు విఫలం
- తాగునీటి సమస్యతో అల్లాడుతున్న జనం
- సమగ్రమైన డ్రైనేజీ వ్యవస్థ లేదు
- అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు
- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలి
- జనసేన నాయకులు గరికపాటి వెంకట్

# అక్రమాలను బయటపెట్టారనే టార్గెట్

- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై ఏపిడిఆర్ఐ అధికారుల కక్షపూరిత చర్యలు
- వైకాపా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో కంపెనీల్లో తనిఖీలు - రాష్ట్రంలో వైకాపా దొంగ ఓట్ల గుట్టురట్టు చేసిన ఎమ్మెల్యే ఏలూరి
- 20 శాతం విపక్ష ఓట్ల తొలగింపు పన్నాగాన్ని ఆధారాలతో పట్టించిన ఏలూరి - ఏలూరిని టార్గెట్ చేసిన వైకాపా ప్రభుత్వ పెద్దలు
- ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ కోసం ఆయన కంపెనీ ఉద్యోగులపై ఒత్తిళ్లు - ఏపిడిఆర్ఐ అధికారుల అధికార దుర్వినియోగం
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఏపిడిఆర్ఐపై ఫిర్యాదు చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పులను ప్రశ్నించినా.. చేస్తున్న అన్యాయాలను అడ్డుకున్నా వారిపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిన్నటి వరకు సాధారణ సంఘాలపై ఉన్న ఈ చర్యలు ఇప్పుడు ఎమ్మెల్యేలను సైతం చేరుకున్నాయి. అధికార పార్టీ దాష్టీకానికి పరాకాష్టగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన బలమైన నాయకులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని పెద్దల ఆదేశాలతో అధికారులు టార్గెట్ చేశారు. వివరాల్లోకి వెళితే...

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్రంలో జరుగుతున్న దొంగ ఓట్ల నమోదుపై ఉద్యమాన్ని చేపట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా తన నియోజవకర్గంలో ఏ విధంగా దొంగ ఓట్ల నమోదుకు అధికార వ్యవస్థలను వైకాపా ప్రభుత్వం వాడుకొని అక్రమాలకు పాల్పడుతుందో ఆధారాలతో



సహా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల దృష్టికి తీసుకువెళ్లి అక్రమాలకు పాల్పడినా వేటుపడేలా చేశారు. అయితే అధికార పార్టీకి ఏలూరు సాంబశివరావు చేస్తున్న ఉద్యమం మిగుడు పడటం లేదు. గత కొంతకాలంగా ఎన్నికల సంఘం వద్ద, కోర్టుల్లోను ఓటర్ల విషయంలో వైకాపా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగులుతోంది. దీంతో వైకాపా ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లక్ష్యంగా ఆయనపై కక్షపూరిత చర్యలకు తెరలేపారు. అందులో భాగంగా

మిగతా 3లో



## వైకాపా నుంచి 70 మంది తెదేపాలోకి చేరిక

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో వైసిపీ నుంచి పుండ్ల నుంచి పది మంది, ఈతేరు నుంచి పది మంది, మర్రిపూడి నుంచి 50 మంది సుమారు 70 మంది 1వ క్లస్టర్ ఇంచార్జ్ ఇనగంటి గాంధీ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కముల సాంబశివరావు, పౌలు, సుబ్బారాజు, మాణిక్యరావు, మహేంద్రనాథ్ చౌదరి, మన్నే సాంబు, అమర్నాథ్, రమేష్‌రెడ్డి, దాసరి యోహాను, బడుగు నాగేశ్వరావు, కారుమంచి నాగరాజు పాల్గొన్నారు.





# దేనికైనా రె'ఢీ'!!

**మొదటి పేజీ తరువాయి** మిగిలిపోయిందన్నారు. వైఎస్ఆర్ పార్టీలో ఇప్పుడు వైఎస్ఆర్ లేడని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి పార్టీ నియంత పార్టీని ప్రజలెవ్వరూ పట్టించుకోరని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టని పార్టీ, నాపై ముప్పేట దాడి చేస్తున్నారు. అన్నివైపుల నుంచి దాడి చేస్తున్నారు. నా సొంత వాళ్ళు అనుకొని 3200 కిలోమీటర్ల పాదయాత్ర చేశా, నా బిడ్డలను ఇంటిని పక్కన పెట్టా, వైసీపీని నా బుజాల మీద వేసుకున్న మోశా, మనసు పెట్టీ పని చేశాను. నా రక్తం దారపోశా, నా చెమటను దారపోశా ఇప్పుడు అదే వైసీపీ ఇప్పుడు నా మీద దాడి చేస్తుంది. నా మీద ఎన్ని రకాలుగా దాడులు చేసిన నేను భయపడనని స్పష్టం చేశారు. ఇక్కడున్నది వైఎస్సార్ బిడ్డ అన్న సంగతి మరవద్దని, భయపడే వాళ్ళు ఎవరు లేరని హెచ్చరించారు. మీకు చేతనయ్యింది చేసుకోండి, నేను దేనికైనా రెడీ అంటూ సవాల్ విసిరారు. రానున్న 2024 ఎన్నికల యుద్ధానికి మేము రెడీగా ఉన్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి హెూదా రావాలి, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం కావాలి, విశాఖ స్టీల్ ఉండాలి, ఉద్యోగాలు రావాలి, రైతు రాజ్యం రావాలి, అందుకే వైఎస్సార్ బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగు పెట్టిందని షర్మిల అన్నారు. కాంగ్రెస్‌తోనే దేశం సుభిక్షం, ఏపీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని అన్నారు. ప్రజలంతా ఆలోచించాలి, కాంగ్రెస్‌ను ఆదరించాలి, హస్తానికి ఓటు వేసి అధికారంలోకి తీసుకరావాలని కోరారు. ఆ దిశగా పార్టీ క్యాడర్ గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని షర్మిల పిలుపునిచ్చారు.

**గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పరిశీలన**

గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోతుంటే సంబంధిత శాఖ మంత్రి మాత్రం సంక్రాంతి డ్యాన్సులు చేస్తున్నారని పిసీసీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ షర్మిలతో పాటు రాష్ట్ర నేతలు గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. గేటు విరిగిపోయిన భాగాన్ని పరిశీలించారు. నీటి సామర్ధ్యం, అక్కడ పరిస్థితులు గురించి నేతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో నీట ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు మరీ దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. ఇది వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్, రూ. 750 కోట్లు ఖర్చు చేసి నిర్మించారు. లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చారు. 12 మండలాల ప్రజలకు, ఒంగోలు పట్టణానికి త్రాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ అన్నారు. వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్ నేడు పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. నిర్వహణ విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడ అధికారులు నిర్వహణ లేకనే గేట్లు కొట్టుకు పోయాయి అని చెప్పారు. మరమత్తులు చేయాల్సింది పోయి ప్రాజెక్ట్ నిర్వహణలో లోపాలు అని చెప్తున్నారు. టీడీపీ జలయజ్ఞం దోపిడీ అని అర్థం లేని ఆరోపణలు చేసింది. ఇళ్లు కట్టుకున్నా, దానికి నిర్వహణ అవసరంపట్టించుకోకుండా ఉంటే ఏదైనా తుప్పు పడుతుంది. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం గేట్లు కొట్టుకు పోతుంటే డ్యాన్సులు చేస్తుంది. మంత్రి సంక్రాంతి డ్యాన్సులు చేస్తారు తప్పా, పని చేయరు. జగన్ అన్న కు మరమత్తులు చేయించడానికి మనసు రావడం లేదన్నారు. ఇదేనా వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడం అంటే అని ప్రశ్నించారు. వైఎస్సార్ కట్టిన ప్రాజెక్ట్‌ను పట్టించుకోని మీరు వైఎస్ వారసులు ఎలా అవతారని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి, లేకుంటే ప్రాజెక్ట్ మొత్తం కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. రూ 10 కోట్లు ఇస్తే ఇస్తే ప్రాజెక్ట్ నిలబడుతుందన్నారు. ప్రాజెక్ట్ కింద వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. వెలిగొండ ప్రాజెక్టును సైతం నిర్లక్ష్యం చేశారు. 40 టిఎంసీ సామర్థ్యం కలిగిన అతిపెద్ద ప్రాజెక్ట్ వెలుగొండ అన్నారు. 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ సైతం పక్కన పడింది. గత 10 ఏళ్లలో చంద్రబాబు, జగన్ అన్న తట్టెడు మట్టి కూడా మోయాలేదని ఎద్దేవా చేశారు. షర్మిల వెంట సిడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, డా ఎన్ రఘువీరా రెడ్, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ, పార్లమెంట్ సభ్యులు, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి, ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, జాతీయ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇన్‌చార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# అక్రమాలను బయటపెట్టారనే టార్గెట్

**మొదటి పేజీ తరువాయి** అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు పర్చూరు ఎమ్మెల్యేపై కక్ష సాధింపులకు దిగారు.ఎమ్మెల్యే సాంబశివరావు వ్యాపారాలపై, ఆస్తులపై దాడులు మొదలు పెట్టి తప్పుడు కేసులు, తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగి నోట్‌బుక్‌లో 2019 ఎన్నికల్లో సాంబశివరావు నగదు పంపిణీ చేసినట్లుగా ఆధారాలు దొరికాయని డీఆర్ఐ అధికారులు చెబుతున్నారు.

**కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు**

ఆంధ్రప్రదేశ్‌లో దొంగ ఓట్ల నమోదులో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలపై పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై ఏపిడిఆర్ఐ అధికారులు ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అచ్చెనాయుడు ఎన్నికల సంఘానికి తెలిపారు. సాంబశివరావు కంపెనీ సేల్స్ టాక్స్ చెల్లించలేదనే నెపంతో ఆయన కంపెనీపై అన్యాయంగా దాడులు చేశారన్నారు. ఈ దాడులు ఎమ్మెల్యే సాంబశివరావు ప్రతిష్టను దిగజార్చడమే అని అచ్చెన్నాయుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇదే రెవెన్యూ అధికారులు సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగులపై ఒత్తిడి చేసి ఎమ్మెల్యే అక్రమ మార్గంలో నగదు సంపాదించినట్లు చెప్పాలని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దీనిపై కోర్టులో కేసు కూడా ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సందర్భంలో ఎమ్మెల్యేపై రెవెన్యూ అధికారుల దాడులు అధికార దుర్వినియోగమే అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులపై దాడులు చేసేందుకు అధికారాన్ని ఉపయోగించడం దుర్మార్గమని తెలిపారు. పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు అధికార పార్టీ ఓట్ల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తున్నారని మొత్తం ఓట్లలో దాదాపు 20 శాతం ప్రతిపక్షాల ఓట్లు తొలగించాలని అధికార పార్టీ పెద్దఎత్తున ఫాం-7, ఫాం-6ల నమోదు చేయడంపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు సాంబశివరావు ఫిర్యాదులు చేశారనే నెపంతో రెవెన్యూ అధికారుల అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

# శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీహర్షిణి డిగ్రీ కాలేజీ ఒంగోలు విద్యార్థులను ఉద్దేశించి కెరియర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. డిగ్రీ పూర్తయిన తర్వాత గవర్నమెంట్ మరియు ప్రైవేటు రంగం ఉద్యోగాల్లో ఎటువంటి నైపుణ్యాలు అవసరమో, ఏ విధంగా శిక్షణ తీసుకోవాలో వంటి మెలకువలు క్లుప్తంగా వివరించడం జరిగినది. కొత్తగా తయారు చేసిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ వఎజూశ్రీశీఎఎవత్.ఖజూ.స్త్రశీజ.ఱఅ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రామ్మోహన్‌రెడ్డి, స్టేప్ ఆఫీస్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ డీఈవో భరద్వాజ్, శ్రీ హర్షిణి విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, ఏవో శ్రీనివాసరావు, వైపి రమేష్, ఎన్‌టిఓ సాయి ప్రణీతలు పాల్గొన్నారు.

# టిడిపి ఇండియా కూటమిలోకి రావాలి

**బిజెపి ఓటమి లక్ష్యంగా ఇండియా కూటమి పని చేస్తుంది**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇండియా కూటమిలోకి చేరాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డే హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోరుకునే బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏవైనా ఇండియా కూటమిలోనే కొనసాగుతాయి అన్నారు. ప్రతిరోజు భయపడుతూ బతికే కన్నా నిలబడి పోరాడి విజయం సాధించడమే మిన్న అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ బిజెపి కబంధహస్తాల నుండి బయటికి రావాలని సూచించారు. ఇండియా కూటమిలోని అన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో కార్యాచరణప్రకటించాలని కోరారు. బిజెపి ఓటమి ద్వారానే దేశంలో లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం పరిరక్షణ, భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులరక్షణ సాధ్యమవుతుందన్నారు. సిపిఐ బిజెపి, సంఘ పరివార్, ఆర్ఎస్ఎస్ భావజాలా నికి వ్యతిరేకంగా నిత్యం పోరాడు తూనే ఉంది అన్నారు. లౌకిక వ్యవస్థ, ప్రజాస్వామ్య పరిరక్షణ కు, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఇండియా కూటమి ద్వారా బిజెపి, దానికి మద్దతిస్తున్న పార్టీల ఓటమి లక్ష్యంగా ప్రజలను పోరాటాలకు సిద్ధం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపి, దాని అనుబంధ రాజకీయ పార్టీలను ఓడించేందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, డి. శ్రీనివాస్, పివిఆర్ చౌదరి, అందె నాసరయ్య, సయ్యద్ యాసిన్, కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దాసరి పల్లెలో కుల గణన సర్వే విజిట్

హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరపల్లి సచివాలయంలో కులగనన సర్వేను తనిఖీ నిర్వహించిన ఎవో కృష్ణారావు ఎవో ఆర్ డి మస్తాన్ షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన కులగనన సర్వే పూర్తి చేయాలని వాలంటీర్స్ వీఆర్వోలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు వాలంటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.

1288/2023-24 నుండి 1360/2023-24 వరకు, తేది : 27-01-2024

| | | టెండర్ నోటీస్ నెం. 1288/2023-24 నుండి 1317/2023-24 వరకు | టెండర్ నోటీస్ నెం. 1318/2023-24 నుండి 1364/2023-24 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 30 | 47 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 257.70 లక్షలు | రూ. 436.77 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 30-01-2024 సాయంత్రం 4 గం॥ నుండి | 30-01-2024 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 06-2-2024 సాయంత్రం 4.00 గం.ల వరకు | 13-2-2024 సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 06-2-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 13-2-2024 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | | 13-2-2024 సాయంత్రం 4.30 గం॥లకు |
| 7. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 06-2-2024 సాయంత్రం 4.30 గం.ల వరకు | 13-2-2024 సాయంత్రం 4.45 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న డిప్యూటీ తాసిల్దార్



కొల్లూరు, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాపట్ల జిల్లాకలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అంజిత్ బాషాచేతుల మీదుగాఉత్తమ అవార్డును కొల్లూరు ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ బి. శివ త్రివేణి అందుకున్నారు.ఈ సందర్భంగా కొల్లూరు మండల పరిధిలోని వీఆర్వోలు,తాసిల్దార్ కార్యాలయంసిబ్బంది శనివారం ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## జనవరి పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండలంలోని చావలి గ్రామంలో తెలుగు బాప్టి సంగం ఏర్పాటుచేసిన జనవరి పండుగ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు,ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలలో ఆయన పాల్గొని ఆశీర్వచనాలు తీసుకున్నారు.గ్రామస్తులకు జనవరి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన తోపాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దండే సుబ్బారావు, జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్,చావలి గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు,గోపాలం సుబ్బారావు,లంకోజి మల్లేశ్వర రావు,తెలుగు బాప్టిస్ట్ సంఘ సభ్యులు సురేష్ పాస్టర్లు,సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకె అథ్లెటిక్స్‌లో రైజ్ విద్యార్థి ప్రతిభ





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో చదువుతున్న విద్యార్థి యూనివర్సిటీ క్రీడలలో ప్రతిభ కనబర్చినట్లు కళాశాలల కరెస్పాండంట్ శిద్దా హనుమంత రావు తెలియచేసారు. జెఎన్‌టియుకె కాకినాడ ఇంటర్ కాలేజియేట్ పురుషులు, స్త్రీల విభాగాలకు సంబంధించి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్-2023-24ను ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ సూరంపాలెంలో నిర్వహించినట్లు, ఇందులో సుమారుగా యూనివర్సిటీ పరిధిలోని 174 కాలేజీలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొనినట్లు, డిస్కస్ త్రో, షాట్ ఫుట్ విభాలలో రైజ్ విద్యార్థులు పాల్గొని మెకానికల్ నాల్గొవ సంవత్సరము చదువుతున్న సుబ్రహ్మణ్యం రెండు విభాగాలలో తృతీయ బహుమతి గెలుపొందినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. విద్యార్థులను కేవలం అకెడమిక్‌లో మాత్రమే కాకుండ క్రీడలలో కుడా ప్రతిభను ప్రదర్శించే విధముగా రైజ్ కళాశాల వసతులను కల్పించి ఆసక్తి వున్న వారికీ శిక్షణ ఇవ్వడము జరుగుతున్నదని కళాశాల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు. గెలుపొందిన విద్యార్థినిని మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ జె.కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్స్ హిమచంద్ర బాబు, సుబ్బారావు అభినందించారు.

# మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్: కోన రఘుపతి





బాపట్ల, మేజర్‌న్యూస్: వై ఎ స్ ఆర్ ఆసరా మహోత్సవాలలో భాగంగా శనివారం బాపట్ల ఎ.జి కాలేజ్ ఆడిటోరియం లో మెప్మా ఆధ్వర్యంలో ఎ స్ హెచ్ జి మహిళలు నిర్వహించిన కార్యక్రమం లో స్థానిక శాసన సభ్యులు కోన రఘుపతి పాల్గొని మాట తప్పం మడమ తిప్పం అని ముఖ్యమంత్రి చెప్పిందే చేస్తారు,చేసేదే చెప్తారు అని మాట నెరవేర్చుకున్నారు,2019/04/11 నాటికి నా అక్కాచెల్లెమ్మలకు బ్యాంకు నందు ఎంత అప్పు ఉందో ఆ అప్పు మొత్తం మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నాలుగు విడతలలో చెల్లిస్తానని చెప్పాడు ఇప్పుడు నాలుగో విడత కూడా అక్క చెల్లెమ్మాలకు వారి వారి బ్యాంకు ఖాతాలలో వేసి చూపించాడు మన బాపట్ల మెప్మా గ్రూపుమహిళలకు 34 వార్డు లకు గాను 808 గ్రూప్ లకు ఒక్కో విడతలో 8,56,00000/ చొప్పున నాలుగు విడతలలో 34,24,0000/ నేరుగా అక్కాచెల్లెమ్మాల చేతికే ఇచ్చాడాని రాష్ట్రం మొత్తానికి కలిపి 25 వేల కోట్లు అక్క చెల్లిమ్మాలబ్యాంకు ఖాతాలకు వేశారని తెలిపారు. మన ప్రభుత్వం లో మీకు మీ కుటుంబాలకు మేలు జరిగితేనే మన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమం లో మునిసి పల్ కమిషనర్ భాను ప్రతాప్,వై ఎ స్ ఆర్ సి పి పట్ట ణాధ్యక్షుడు కాగిత సుదీర్ మరియు వార్డ్ ఇంచార్జులు, మెప్మా అధికారి నాయక్,సి ఓ.లు దగ్గుమల్లి నవక్రా ంత్, విశ్వనాధ్, వనజా, డి ఈ ఓ గగన్ మరి యు మె ప్మా ఆర్‌పిలు వైఎస్ఆర్ ఆసరా లబ్దిదారులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురం పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పర్యవేక్షణలో మండల వ్యవసాయ శాఖ అధికారి రంగా కృష్ణ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రంగా కృష్ణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు రైతులకు పెట్టుబడి సహాయంగా సంవత్సరానికి రూ.6వేలు కేంద్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. సబ్సిడీ కింద ఎరువులు తదితర పథకాలు రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొని శాఖల వారీగా పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గిరిధర్, తిరుపతయ్య, మండల పరిషత్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మునిరాజు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలి



ఒంగోలు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణి సంస్థలు ప్రతి పాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై, ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి 2024 -25 నుండి 2028-29 వరకు పంపిణి, సరఫరా, ఎస్-ఎల్‌డిసి వ్యాపారంకు గాను సమగ్ర ఆదాయ అవసరాలు, వీలింగ్ ధరలపై ఈ నెల 29 నుండి 31వ తేది వరకు, ఏపి జెన్‌కో టారిఫ్ మీద ఫిబ్రవరి 1వ తేదిన విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను తమ దెగ్గరలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీస్‌లో కానీ, ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఆఫీస్‌లోగానీ నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.ఆర్.సి వారికీ తెలపవచ్చు. టారిఫ్ ప్రతిపాదనలు WWW.APERC.GOV.INలో డౌన్లోడ్ చేసుకొనవచ్చు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు అందరూ బహిరంగ ప్రజాబిప్రాయ సేకరణలో పాల్గొని తమ అబిప్రాయాలను స్వేచ్ఛగా తెలిపే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ సూపరిం టెండింగ్ కె.వి.జి.సత్య నారాయణ కోరారు.

## విధి నిర్వహణలో సేవలందించిన ఉద్యోగులకు ఘన సన్మానం





కనిగిరి, మేజర్‌న్యూస్: ఉత్తమ రెవిన్యూ డివిజన్ అధికారిగా ఎంపికైన కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, కనిగిరి తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావులను వారి ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పుష్ప గుచ్ఛంతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషిచేసి మంచి పేరు తెచ్చుకున్న వారిని ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అధికారులుగా సత్కరించడం గర్వకారణమని అన్నారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలోనీ ప్రజలకు సేవలు అందించడం సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్య రావు, వార్డు కౌన్సిలర్ దేవరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, విజేత కళాశాల డైరెక్టర్ అరుణోదర్, వైసీపీ నాయకులు పులి శ్రీనివాసులురెడ్డి, చింతకుంట్ల కిషోర్, తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు గూడూరు అబ్రహాం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులనుఆదుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం లో నష్టపోయిన పసుపు రైతు లను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 29 న ఉదయం 10 గంటలకు దుగ్గిరాల పసుపు యార్డులో నిర్వహించ తలపెట్టిన పసుపు రైతుల సదస్సులో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల సదస్సు కు తరలిరావాలంటూ శనివారం మండలంలోని పెదపులివర్రు, పెసర్లం క,పెదలంక చింతమోటు,కొల్లూరు మండలాల లోని కిష్కిందపాలెం తదితర గ్రామాల్లో రైతు సంఘాల బృందం పర్యటించింది.ఈ సందర్భంగా పెదలంక గ్రామంలో సదస్సులో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 19న దుగ్గిరాల్లోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో కోల్డ్ స్టోరేజీలో రైతులు నిలవ చేసుకున్న 1.15 లక్షల పసుపు బస్తాలు అగ్నికి ఆహుతి కావడంతో సుమారు రూ 80 కోట్ల మేర రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. ఆరుగాలం చెమట చుక్కలను చిందించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక,గిట్టుబాటు ధర వచ్చాక అమ్ముకుందామని కోల్డ్ స్టోరేజీలో నిలువ చేసుకుంటే ప్రస్తుతం ధరలు పెరిగి కింటా రూ 10 వేలకు పైగా ఉన్న తరుణంలో స్టోరేజీలో నిల్వచేసిన పసుపు అమ్ముకుందామనుకుంటున్న తరుణంలో అగ్ని ప్రమాదం జరిగి పసుపు బస్తాలు బుగ్గిపాలు కావడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పసుపు రైతులకు మనోధైర్యం కల్పించి నష్టపోయిన బాధిత రైతులకు ఇన్సూరెన్స్,నష్టపరిహారం కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జరుగుతున్న ఈ సదస్సులో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. శాసనసభ మాజీ సభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పసుపు ధర లేకపోవడంతో మంచి ధర వస్తే అమ్ముకోవచ్చునని కోల్డ్ స్టోరేజీలో నిలువ చేసుకుంటే నిలువ చేసిన పసుపు అగ్ని ప్రమాదంలో బూడిదగా మారడంతో కోట్లాది రూపాయలు రైతులు నష్టపోయారని ఆందోళన చెందారు. బాధిత రైతులకు అండగా నిలిచి న్యాయం జరిగే వరకూ పోరాడుదామన్నారు.సదస్సు కు వచ్చే రైతులు తమ పంటకు సంబంధించి బాండ్ పేపర్లు జిరాక్స్ కాపీలను తీసుకు రావాలని వెంకటసుబ్బయ్య కోరారు.ఈ పర్యటనలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య,రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి,దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతుల సంఘం రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ, పసుపు రైతులు కొసరాజు సతీష్, కొమ్మినేని శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు టీడీపీ సమాయత్తం అవుతున్నది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు కనిగిరి టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ 1 ఇన్చార్జి షేక్ ఫిరోజ్, క్లస్టర్ 2 ఇంచార్జ్ ముల్లా బాల బాబు ఆధ్వర్యంలో శనివారం ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు, వాటిని తిరిగి జాబితాలో నమోదు చేయించడం, పోల్ మేనేజ్మెంట్, మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం వంటి అంశాలు గురించి రాష్ట్ర పార్టీ నుండి వచ్చిన ట్రైనర్లు క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జ్‌లకు శిక్షణ ఇచ్చారు.

## షర్మిలకు నాగలి బహూకరించిన కొండారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల ఒంగోలు జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ పుట్లూరి కొండా రెడ్డి ఆమెను కలిశారు. ఆమెకు నాగలని అందచేశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఆమెతో చర్చించారు. పగడాల రంగ స్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని కలిసిన ఎర్రగొండపాలెం ఇంచార్జి తాడిపర్తి చంద్రశేఖర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కాపురం శాసనసభ్యులు కె.పి నాగార్జున రెడ్డిని శనివారం ఉదయం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి తాడిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్దాయన కెపి కొండారెడ్డిని పరామర్శించారు. కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి దుగ్గం పూడి వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు డిఆర్‌యుసిసి మెంబర్ ఎంఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కష్టం వస్తే అండగా ఉంటా



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన తాను అండగా నిలుస్తానని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో టిడిపి రాష్ట్ర నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన రావుతో భేటీ అయ్యారు. అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కనిగిరి నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సంక్షేమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని టిడిపి జనసేన ప్రభుత్వం ఖాయమని ప్రజలు టిడిపిలో చేరుతున్నారని కనిగిరి మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన 10ఎస్సీ కుటుంబాలు మండల టిడిపి సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య అధ్వర్యంలో వైసీపి నుండి టిడిపిలో చేరారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు డాక్టర్ ఉగ్ర పార్టీ కండువాలు కప్పి అభినందించి అనం తరం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపి ఆరాచకలు అవినీతి దుర్మార్గపు నియం త పాలన చూసి విసుగుచెంది రాష్ట్రప్ర జలు తెలుగుదేశం అధినేత చంద్ర బాబునాయుడు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం రామ రాజ్యం కోసం ఎదురు చూస్తున్నా రని అదేవిధంగా ముఖ్య మంత్రి జగన్మోహ నరెడ్డి సైకోపాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై బాదుడే బాదుడుగా కరెంట్, ఆర్టీసి, నిత్యావసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని అభివృద్ధి సంక్షేమం జరగాల ంటే టిడిపితోనే సాధ్యమని టిడిపిలో చేరుతున్నారని తెలుగుదేశం గెలుపుకోసం కష్టపడి పనిచేసి భారీమె జారిటీ సాధించాలని సూచించారు. టిడిపిలో చేరిన వారిలో వి.బైలు గ్రామానికి చెందిన పి.రాజేష్, ఏలిశ య్య, మధు, యేబు, మరియ దాసు,ఏబేలు, మోషే,కోలా బాలయేసు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నాయకులు యన్.సి.మాలకొండయ్య, దొరతిరపతయ్య, సారె వెంకట సుబ్బయ్య, పోకల మాల్యాద్రి, శేఖర్ పలువురు నాయకులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పధకాలపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం బహుళ పథకాల ద్వారా అర్హులైన బలహీన వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు చేరవ చేయడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని గార్లపేట బస్టాండ్ సెంటర్ వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఉజ్వల యోజన, పిఎం స్వానిది, పిఎం సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన, ప్రతి కుటుంబానికి గృహ నిర్మాణం, పిల్లలకు పౌష్టికాహారం వంటి అనేక కేంద్ర పథకాల అమలుకు సంబంధించి అవగాహన కొరకు ఉద్దేశించబడినదన్నారు. మునిసిపల్ కమీషనర్ డి.వి.ఎస్ నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి లబ్ధి పొందని వారికి అవగాహన కల్పించి వాటిని లబ్ధిదారులకు అందచేయాలనే ఉద్దేశంతో ఈ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, కౌన్సిలర్లు దేవరాజ్, లింకన్, నాయకులు పులి శ్రీను, బిజెపి నాయకులు శ్రీనివాసుల రెడ్డి, మెప్మా సిఎంఎం కె. రఘు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మకు ఘన స్వాగతం పలికిన కైపు వెంకటకృష్ణారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ మొట్ట మొదటిసారి ఒంగోలు పట్టణంలోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమానికి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఆమెను సత్కరించి సాధరంగా హర్ష ధ్వనాల మధ్య ఆహ్వానం పలికారు. అనంతరం కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిలా రెడ్డి ఒంగోలు పట్టణానికి రావడం ఎంతో ఆనంద దాయకమని ఆమె రాకతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం రెట్టింపు అయిందని కాంగ్రెస్ పార్టీకి మరలా పూర్వవైభం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వెంకటకృష్ణారెడ్డిని భుజం తట్టి అభినందించి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి షేక్ సైదా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, రాంసింగ్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, నాయకులను కలిసిన ఇన్చార్జి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయిబాబా దేవస్థానం చైర్మన్ దేవకి సుబ్రహ్మణ్యం,జాతీయ వాసవీ సత్రాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్ రెడ్డి ,వైసీపి మహిళా నాయకురాలు కె.లక్ష్మీ మోహన్, వైసీపి నాయకులు బి.పిచ్చిరెడ్డిలను వారి నివాస గృహాల్లో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కనిగిరిలో వైసీపీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఇన్చార్జి దద్దాల నారాయణ కోరారు. మీలో తనను ఒకడిగా గుర్తించి నా వెన్నంటి నడవాలని విజ్ఞప్తి చేశారు. మరలా సీఎంగా జగనన్నను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, జడ్పిటిసిల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు అయితా సుబ్బయ్య, వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు దేవకి రాజీవ్, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను, వైసిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, దాసరి ,సిద్ధారెడ్డి,సర్పంచ్ బాబు, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, గంజి వెంకటేశ్వర రెడ్డి, గొబ్బిళ్ళ శీను, సర్పంచ్ రామన భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ములె రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, కత్తి, మూరబోయిన మహేంద్ర, పండు, నారాయణ, పిల్లి రమణారెడ్డి, సిద్ధారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గించిన అడిషనల్ క్వాంటంను పునరుద్ధరించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా శాఖ అధ్యక్షులు చెరుకూరు సుబ్బారావు అధ్యక్షతన పెన్షనర్స్ డే ఉత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాపట్ల జిల్లా ఖజానాధికారి శివకామేశ్వరి మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలు తమ దృష్టికి తెస్తే సత్వరం పరిష్కరించుటకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. సభ్యుల అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. పెన్షనర్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కార్యక్రమాలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అతిథులుగా హాజరైన గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులుకె. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరించాలని, ఆరోగ్య కార్డులపై క్యాస్ లెస్ ట్రీట్మెంట్ జరిగేటట్లు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గౌరవ అతిథులుగా హాజరైన పొన్నూరు మండల శాఖ అధ్యక్షులు జి. ప్రసాదరావు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జరిగే జిల్లా ధర్నాలను, ఫిబ్రవరి 5న జరిగే రాష్ట్ర ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు చెరుకురు సుబ్బారావు ప్రసంగిస్తూ సత్వర పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో పెన్షనర్లను సన్మానించారు: సన్మాన గ్రహీతలు : జి శివప్రసాద్, ఎన్. దానమ్మ, ఏ. శివాజీ, బక్క ప్రసాదరావు, లక్ష్మీ సరోజిని, గొట్టి కళ్యాణ్ రావు, ఎం. రవీంద్రనాథ్ వర్మ, టి.సరోజిని గడ్డం ఏలియా, తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు షేక్ జిలాని, రేపల్లె మండల శాఖ అధ్యక్షులు జే సుబ్బారావు, చెరు కుపల్లి మండల శాఖ అధ్యక్షులు ఆం జనేయులు, నగరం అధ్యక్షులు వై. సీతాపతి, చిన్నగంజాం అధ్యక్షులు నాగేశ్వర రావు, కర్లపాలెం అధ్యక్షులు రమేష్, ఆర్టీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి 70మంది టీడీపీ లోకి చేరిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, అప్పికట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం లో వైసీపీ పార్టీ నుండి టీడీపీ లోకి చేరిన పుండ్ల గ్రామం నుండి 10 మంది, ఈతేరు గ్రామం నుండి 10మంది, మర్రిపూడి గ్రామం నుండి 50మంది సుమారు 70మంది 1వ క్లస్టర్ ఇంచార్జ్ ఇనగంటి గాంధీ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కముల సాంబశివరావు, పౌలు, సుబ్బారాజు, మాణిక్యరావు, మహేంద్రనాథ్ చౌదరి, మన్నే సాంబు, అమర్నాథ్, రమేష్ రెడ్డి, దాసరి యోహాను, బడుగు నాగేశ్వరావు, కారుమంచి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీసీ ద్రోహి జగన్ రెడ్డి

**- జగన్ రెడ్డి పాలనలో బీసీ సోదరులకు వెన్నుపోటు**

**- 'జయహొ బీసీ' కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న జగన్ రెడ్డి బీసీ సోదరుల సంక్షేమానికి అడ్డుకట్ట వేసి, వెన్నుపోటు పొడిచాడని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్ పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపట్టిన "జయహొ బీసీ" కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండలం, చోళవీడు పంచాయతీలోని అక్కపల్లె గ్రామంలో బీసీ సోదరులతో ఏర్పాటు చేసిన బహిరంగా సభలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాడు బీసీ సోదరుల ఓట్లు దండుకోవటానికి అబద్ధపు హామీలను ఇచ్చాడని, బీసిలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు మాకు బ్యాక్ బోన్ అని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి బీసీ సోదరుల నడ్డి విరిచాడని, పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నామమాత్రంగా బీసీ సోదరులను చైర్మన్లుగా నియమించాడని, వారికీ గాని, కార్పొరేషన్ల ద్వారా బీసీ సోదరులకు ఒక్క రూపాయి కూడా రుణాలు అందించలేదని, సొంత సామాజిక వర్గాలకు చెందిన అగ్రవర్ణాల నాయకులను మాత్రం సలహాదారులుగా నియమించుకొని లక్షలు, లక్షలు ప్రజా ధనాన్ని దోచి పెడుతున్నారని, బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. నాడు తెలుగుదేశం హయాంలో బీసిల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టటం జరిగిందని, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, చేతి వృత్తుల వారికీ ఆర్థిక సహాయం మరియు పనిముట్ల అందచేత, మండల కేంద్రాల్లో బీసీ భవనాలు, బీసీ ఆడబిడ్డలకు వివాహ సమయంలో ఆర్థిక సహకారం, వంటి పథకాలను ప్రవేశపెట్టి బీసిలకు అండగా నిలిచింది తెలుగుదేశం అని, బీసిలకు సంక్షేమం అందాలంటే చంద్రబాబు గారితోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా టీడీపీ జనసేన లకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల మండలం టిడిపి ఉపాధ్యక్షుడు గోతం చక్రి యాదవ్, రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, చొలవీడు గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజశేఖర్,బత్తిని రామకృష్ణ, మద్దిరాల దేవరాజ్, రాచర్ల మండలం బీసీ సెల్ అధ్యక్షుడు అల్లావల్లి, గొల్ల ఆంజనేయులు, వాల్మీ సాధికారిక సమితి అధ్యక్షురాలు నల్లబోతుల రమాదేవి, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యమ సంజయ్, తురిమెళ్ళ నాగబాలుడు, రాచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు దప్పిలి కాశిరెడ్డి, రాచర్ల మైనారిటీ నాయకులు తాహిర్ బాషా, గుడిమేట సర్పంచ్ రెడ్డి కాశీ రెడ్డి, భవనం పుల్లారెడ్డి, రాచర్ల మండల ఐటీడిపి అధ్యక్షుడు ఫటన్ సనాఉల్ల ఖాన్, తెలుగుయువత అధ్యక్షుడు సొంటం కళ్యాణ్ రెడ్డి, రాచర్ల మండలం తెలుగు రైతు అధ్యక్షుడు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్దిరాజు, బైలడుగు బాలయ్య, మహానంది, జట్టి వెంకటేశ్వర్లు, ఎరదేసి పిచ్చి రంగయ్య, గొల్ల రాములు, ముత్తుముల వాసుదేవరెడ్డి, గొల్ల పెద్ద వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రా.. కదలిరా కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరులోని ఎస్‌విజిఎస్ గ్రౌండ్స్ లో ఈనెల 28 ఆదివారం ఉదయం 11 గంటలకు రా....కదలిరా కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వస్తున్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి,కార్యక్రమపరిశీలకులు షేక్‌రఫీ , కందుకూరు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సలాం తదితరులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.



# ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన 'దామా'

అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కు అద్దంకి పట్టణ నాయకులు దామా హనుమంతరావు శుక్రవారం ఉదయం జొన్నతాళి కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు. రానున్న ఎన్నికల్లో అద్దంకిలో తెలుగుదేశం పార్టీ గెలుపుకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాల గురించి, గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు.



# తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పాటుపడండి

**- బిటిఎఫ్ బృందానికి ఉగ్ర పిలువు**

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఉగ్ర క్యాంపు కార్యాలయంలో బెంగుళూరు టీడీపీ ఫోరమ్ బృందం ఉగ్రనరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. టీడీపి అధికారంలోకి వస్తే నిమ్జ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. వలస వెళ్లిన కనిగిరి ప్రాంతం వారిని కలుస్తూ పార్టీ కార్యక్రమాలను, టీడీపీ మినీ మేనిఫెస్టో గురుంచి అవగాహన పరచాలన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో బెంగుళూరు టీడీపీ ఫోరమ్ చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామిని చేయడంతో పాటు కార్యక్రమం విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఉగ్రనరసింహారెడ్డి ని సన్మానించి తెలుగుదేశం పార్టీ జ్ఞాపికను



అందజేశారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు టీడీపీ ఫోరమ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా బృంద సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

**- అపమాంబపురంలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన అడుసుమల్లి నరసింహులు**



పామూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టిడిపి మండల సీనియర్ నాయకులు శ్రీ అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని అపమాంబపురం గ్రామంలో బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చుంచు మాల్యాద్రి, బొమ్మినేని వెంకటేశ్వర్లు, అడుసుమల్లి సురేష్, అల్లూరి మాల్యాద్రి, మన్నే పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైకో జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

**- ఇంటిగ్రేటెడ్ శిక్షణలో పువ్వాడి, ఏలూరి, బొల్లా**

పామూరు, మేజర్‌న్యూస్: సైకో జగన్‌ను ఇంటికి సాగనంపుదామని అందుకు సమయం ఆసన్నమైందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు టిడిపి తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు



అన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రామయ్య, సుబ్బు, పువ్వాడి రామారావు,మండల క్లస్టర్ ఇంఛార్జీస్ అడుసుమల్లి ప్రభాకరరావు, గుంటపల్లి శ్రీను వాసులు, షేక్ గౌష్ బాషా, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు)తడికమళ్ల సుబ్బారావు, ఉప్పలపాటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- పీసిసి అధ్యక్షురాలు షర్మిలను కలిసిన సినీ నిర్మాత కళ్యాణ్ చక్రవర్తి**

అద్దంకి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఒంగోలు పట్టణంలోని విష్ణు ప్రియ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన ఆమెను పంగులూరు మండలం కశ్యాపురం గ్రామానికి చెందిన సినీ నిర్మాత దూళ్ళిపాళ్ల కళ్యాణ్ చక్రవర్తి తన అనుచరులతో కలిసి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మరియు షర్మిల నాయకత్వంపై ఆయన రూపొందించిన పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంలో యువకులు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. యువకులందరూ ముందుకు వచ్చి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. అద్దంకి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సభాముఖంగా కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ సమావేశానికి కళ్యాణ్ చక్రవర్తి తో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి సుమారు 100 మంది హాజరయ్యారు. వీరందరూ ప్రత్యేక వాహనాలలో సమావేశానికి వెళ్లడం జరిగింది.



# మాజీ ఏఎంసి వేణు గోపాల్‌ని పరామర్శించిన బూచేపల్లి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న తాళ్లూరు మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు, దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇడమకంటి వేణుగోపాల్ రెడ్డిని దర్శి నియోజకవర్గ ఇంఛార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పరామర్శించారు.







# టిడిపి ప్రభుత్వంతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి

## మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం,జనసేన ల ఉమ్మడి కలయికతో ఏర్పడనున్న రామరాజ్య పాలనలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి సహకార అవుతుందని రాష్ట్ర మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యొలిట్ సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో బీసీ నాయకుల సారధ్యంలో జరిగిన జయహో బీసీ సదస్సుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ పరంగా,అభివృద్ధి పరంగా ఉన్నతస్థానం కల్పించింది తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కాగా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం,ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేసి,బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు 'కలలో 'సృష్టించాడే గాని, పదవులు పొందిన చైర్మన్ లకు కుర్చీలు, కార్యాలయాలు కూడా లేవని, ఇదేనా బీసీలకు వేసిన పెద్ద పీట అని ఆనందబాబు ఎద్దేవచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వెనుకబడిన వర్గాల వారికి పలు ఆదరణ పథకాలు,వాటి తాలూకా పరికరాలు అందించడం జరిగిందన్నారు.బీసీలే తెలుగుదేశం, తెలుగుదేశమే బీసీలు,పార్టీకి బీసీలే వెన్నెముక అని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సాయిబాబా మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి అటకెక్కిందన్నారు.ఇసుక మాఫియా,మట్టి మాఫియా రాజ్యమేలిందన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరవుతు అనురాధ మాట్లాడుతూ రాష్ట్రంలో రామరాజ్య స్థాపనకు కృష్ణార్జునలవలె చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లు కలిసి పయనించటం రాష్ట్ర ప్రజలకు శుభ సూచకమన్నారు. వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వం బీసీలను మోసం చేసి,ఉన్న కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని బీసీలకు ద్రోహం చేసినట్లు, రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల నాయకులను బెదిరించి అక్రమంగా కేసులు నమోదు చేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నదన్నారు. సభలో కొల్లూరు మండలం క్రాప గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాచవరపు శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరిని ఆనందబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు, కుక్కల వెంకటేశ్వరరావు, ఎల్లారెడ్డి,కేసన శివకృష్ణ, డాక్టర్ చందోలు పృధ్వి లత,ఘంటా స్వాతి,చేనేత నాయకులు దివి రాంబాబు, మాజీ ఎంపీపీలు వేజెండ్ల సతీష్,మైనేని మురళీకృష్ణ, రాయన ప్రసాదరావు నియోజక వర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సు అనంతరం ఆనందబాబు 'బుల్లెట్ 'వాహనంపై ముందు పయనించగా, సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై భట్టిప్రోలు నుండి ర్యాలీగా పెదపులివర్రు, గుత్తా వారి పాలెం, పెదపాలెం, వెల్లటూరు, కోటిపల్లి,దోనేపూడి,ఆలపాటి నగర్, కొల్లూరు వరకు ర్యాలీ కొనసాగింది. అక్కడనుండి క్రాప,వేమూరు వరకు ర్యాలీ నిర్వహించారు.

## మాగుంట చొరవతో... గిద్దలూరులో రైల్ ఓవర్ బ్రిడ్జి సర్వే పనులు చేపట్టిన గతి శక్తి రైల్వే అధికారులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాగుంట చొరవతో గిద్దలూరులో రైల్ ఓవర్ బ్రిడ్జి సర్వే పనులను గతి శక్తి రైల్వే అధికారులు చేపట్టారు. గతి శక్తి పథకం క్రింద మొత్తం నూరు శాతం ఖర్చుతో గిద్దలూరులో రాచర్ల రైల్వే గేటు వద్ద రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టవల్సిందిగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి రైల్వే బోర్డు చైర్మన్‌ని కోరారు. దీనిపై గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే గతి శక్తి డిప్యూటి చీఫ్ ఇంజనీరు గిద్దలూరులో రాచెర్ల రైల్వే గేటు వద్ద టి బైపు రైల్ ఓవర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్లు గతి శక్తి పథకం క్రింద నిర్మించుటకు నిర్ణయించారు. దాని డిజైన్ కూడా తాయారు చేయించామని, దానిపై రైల్వే బోర్డు అనుమతి పొందుటకుగాను రైల్వే గేటు ఇరువైపులా కావలసిన భూ సేకరణ తదితర పనులకు సంబంధించి ఎస్టిమేట్లు తయారు చేయించి పంపవలసినదిగా ప్రకాశం జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఈ బైపు రైల్ ఓవర్ బ్రిడ్జి త్వరితగతిన నిర్మించుటకు గిద్దలూరు మునిసిపాలిటీ, సంబందిత రెవిన్యూ, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, ప్రజలు సహకరించవల్సిందిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరినట్లు శనివారం మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కాంగ్రెస్‌లోకి దండేల కృష్ణ

### షర్మిల సమక్షంలో పార్టీ తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర 41వ డివిజన్ నివాసి దండేల కృష్ణ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ తను విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తగా, తరువాత కాంగ్రెస్ పార్టీ తరపున 10 సంవత్సరాలు పనిచేసి, తర్వాత అంబేద్కర్ ఆశయ సమాజ్ ఆర్గనైజేషన్ స్థాపించి తద్వారా పేద ప్రజల సమస్యల పట్ల రెండు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తూ, ప్రకాశం జిల్లాలోని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలు స్థాపించి యువతను చైతన్యం చేయడం జరిగిందని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి రాజన్న పథకాలు పేద ప్రజల చెంత చేరి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఈ రోజు నేను షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## రాయవరంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి శనివారం మార్కాపురం మండలం లోని రాయవరం స్టేషన్ గ్రామం లో " భవిష్యత్తు గ్యారెంటీ "కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.



ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీని బలోపేతం చేయాలి: ఎన్‌టిఆర్




హనుమంతునిపాడు మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో శిక్షణ తరగతులు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కార్యకర్తలు ఇన్చార్జులు భూత్ ఇన్చార్జిలు బాధ్యతతో పనిచేసి మన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు గ్రామాల్లో అధికార పార్టీ చేసిన దోపిడీలను ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా ప్రచారం చేయాలని మన చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారెంటీకి షూరిటీగా ఉన్నారని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్యామల చిన్న వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి కందుల వెంకటసుబ్బారెడ్డి గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య కోటపాటి శేషయ్య బలసాని కోటయ్య మాసెపోవు ఎర్రయ్య కూరాకు నారాయణ యాదవ్ పెంచికల రామకృష్ణ కూడలి దశరథ గంగిరెడ్డి రమేష్ రెడ్డి ఆకుపాటి శ్రీను ఎలనాటి ప్రభుదాస్ హనుమంతుని పాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి శ్రీరాముల రెడ్డి ఎస్ కే జిలాని సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి మల్లె బోయిన వెంకటేశ్వర్లు కనకరాజు గట్ల కృష్ణారెడ్డి శ్యామల పుల్లారెడ్డి మల్లెల తిరుపతయ్య దిరిశనం హనుమారెడ్డి పాల్గొన్నారు.

# పేదల వ్యతిరేక భూ ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: భూసేకరణలో పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్ట పరిహారం ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అభివృద్ధి అనే ముద్దు పేరుతో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమలు, నేషనల్ హైవేలు, విమానాశ్రయాల పేరుతో పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములన్నీ లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పరిశ్రమ లేదా, ప్రాజెక్టు నిర్మిస్తున్న చోట్ల వాటికి సేకరించే భూములు అత్యధిక శాతం అసైన్డ్ పేదల భూములను సేకరిస్తున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ అసైన్డ్ చట్టాన్ని సవరించి చట్టం చేసిందని మరల ఈ ప్రభుత్వమే అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం ఇవ్వలేమని పేదలకు, దళితులకు నష్టం జరిగేలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాలు, పరిశ్రమలు ప్రాజెక్టుల పేరుతో అసైన్డ్ భూములను సేకరించే సందర్భంగా మార్కెట్ రేటు కు నాలుగు రెట్లు అదనంగా లబ్దిదారులకు పరిహారం ఇవ్వాలని 2013 భూ సేకరణ చట్టంలో ఉందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్నదని, దళితులు గిరిజనుల మీద జరుగుతున్న అకృత్యాలను అరికట్టటంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పూసా వెంకటేశ్వర్లు, కేజీ మస్తాన్ వెల్లంపల్లి ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, బడుగు వెంకటేశ్వర్లు, గుమ్మా బాల నాగయ్య, ఉబ్బా వెంకటేశ్వర్లు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఈదర సుబ్బారావు, ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా 5 కే రన్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటిఈ వారి ఆదేశాల మేరకు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం సహకారంతో కెప్టెన్ ఓ. శ్రీదేవి అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ ఆధ్వర్యంలో శనివారం ఫిట్ ఇండియా 5 కే రన్ నిర్వహించి నడక, పరుగు గురించి మన జీవితంలో దాని ప్రాధాన్యత గురించి చాటి చెప్పారు. సెక్రటరీ మానం, నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు ఈ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఎన్ సి సి క్యాడెట్స్, విద్యార్థినిలు కళాశాల నుండి మార్కెట్ యార్డ్ వరకు మరియు మార్కెట్ యార్డ్ నుండి కళాశాల వరకు 5 కే రన్ 250 విద్యార్థినులతో నిర్వహించారు. ఓ శ్రీదేవి మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడిలవలన చాలా మంది చిన్న వయసులోనే హృద్రోగాలు, క్యాన్సర్ బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. మరణాలను తగ్గించి, మంచి ఆరోగ్యాన్ని పొందాలంటే మన జీవితంలో కొంత సమయాన్ని నడకకు లేదా పరుగుకు కేటాయించాలని విద్యార్థినులు ప్రజలకు వెలుగెత్తి చాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ.హరిత,విభాగాతిపతులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాసరెడ్డి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదం డ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి గణతంత్ర దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు వేషధారణ ఎంతో చూడ ముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, కే.మమత, వై.వెంకట్ లక్ష్మి, పర్వీన్ జాకీర, హేమలత, మాబున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష, అంజలి, విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## నేడు శ్రీ కందుల ఓబుల్ రెడ్డి వైద్యశాలకు ప్రత్యేక వైద్యులు రాక

మార్కాపురం, మేజర్‌న్యూస్: కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల నందు నేడు ప్రముఖ లివర్, జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ కానాల జగదీశ్వర రెడ్డి సేవలు ప్రతి నెలా 4వ తేదీన నేడు ఆదివారం కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ నందు లభించడం జరుగుతుందని కందుల ఓబుల్ రెడ్డి వైద్యశాల చైర్మన్ డాక్టర్ కందుల గౌతం రెడ్డి ప్రకటనలో తెలిపారు. అత్యాధునిక ఎండోస్కోపి సౌకర్యం ఇతర రక్త పరీక్షల ద్వారా అన్ని రకాల లివర్, జీర్ణకోశ వ్యాధి సమస్యలు పరీక్షించడం జరుగుతుం దని, లివరు సంబంధిత వ్యాధులు, కడుపునొప్పి, అజీర్తి, వాంతులు, అరుగుదల లోపము, మలబద్ధకము, విరోచనము లు, కడుపు ఉబ్బరము, రక్తవాంతులు, రక్త విరోచనములు, పైల్స్, గ్యాస్ ఇబ్బంది, అల్సర్, పచ్చకామెర్లు, ఉబ్బు కామెర్లు, పిత్తవాహిక రాళ్ళు,కడుపు, పేగు క్యాన్సర్, ప్యాంక్రియాస్ సమస్య లు, సిర్రోసిస్, హెపటైటిస్ సమస్యలు, అన్ని రకాలల చిన్నప్రేగు, పెద్దప్రేగు సమస్యలు, అన్ని రకాల సమస్యలకు వైద్యం అందించడం జరుగుతుంద న్నారు. వివరాలకు శ్రీ కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ 08596223787, 8499836563, 9966369307 అను నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పెద్ద దోర్నాల మండలం నందు జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతుంది. బడుగు బలహీన వర్గాలకు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు తెలుగుదేశం పార్టీ ఎంతో దోహదపడింది. 2019న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీసీ వర్గాల మీద దాడులకు పాల్పడ్డారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి మళ్లించడమే కాక ఆయా వర్గాల ఎదుగుదలను దెబ్బతీసింది. బీసీ ప్రజలు శ్రమజీవులని, చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణచివేయబడ్డారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా 'బీసీలకు రక్షణ చట్టం' తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి



వచ్చాక బీసీలను అన్ని విధాలుగా అణచివేతకు గురిచేశారని ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గత 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బీసీ నాయకులు హత్య చేయబడ్డారని, 2540 మంది దాడులకు గురయ్యారని, 26,000 మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలకు కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, కులవృత్తులు వారికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, చంద్రన్న పెళ్లి కానుక, తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్, చంద్రన్న బీమా వంటి పథకాలను అందజేసి బీసీలకు వెన్నుదన్నుగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని తెలిపారు. మత్స్యకార, చేనేత, బోయ-వాల్మీకి, నాయి బ్రాహ్మణ, రజక, గీత కులాలు, కురుబ, యాదవ వంటి కులవృత్తుల వారికి అనేక పతకాలు ద్వారా చేయూతనందించడం జరిగిందని వివరించారు. జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయకుండా వారిపై దాడులకు పాల్పడి ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు పాల్పడ్డారని, రానున్న ఎన్నికలలో బీసీలు ఐక్యమై వైసీపీని బంగాళాఖాతంలో కలిపి బీసీల ప్రగతికి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రాష్ట్ర కార్యదర్శి, కొండేపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నంది కనుమ బ్రహ్మయ్య, రాష్ట్ర బీసీ నాయకులు గుమ్మ గంగరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కే.శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జంగల్ పిచ్చయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మాబు సాహెబ్, మండల పార్టీ అధ్యక్షులు ఎరవా మల్లికార్జున్ రెడ్డి, బట్టి సుధాకర్ రెడ్డి, వాణిజ్య విభాగ అధ్యక్షులు సుబ్బరత్నం, జనసేన పార్టీ అధ్యక్షులు మురళి, రాష్ట్ర రైతు నాయకులు జెడి లక్ష్మయ్య, దొడ్డ శేషాద్రి, టిఎన్‌టిసి మల్లయ్య, మండల బీసీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సీఎం ఎనలేని కృషి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని వేమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శనివారం స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్ లను అశోక్ బాబు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో రాష్ట్రాల కన్నా మిన్నగా విద్య అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు,వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన,.. సీబీఎస్ఈ మొదలు ఐబీదాకా



అడుగులు పడుతున్నాయి.మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ కాలేజీల్లో సీట్లు అయినా,ఉపాధి అయినా సులభంగా దక్కించుకునే అవకాశంఉందన్నారు.రూ 30 వేల రూపాయలు ఖరీదు చేసే ట్యాబ్ లను ఎనిమిదవ తరగతి విద్యార్థులకు అందించారన్నారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీలు,గ్రామ సర్పంచి ధారా రవికిరణమయి చన్నయ్య, నాయకులు కుందేటి రమేష్,కే పిచ్చియ్య శాస్త్రి,ఎస్ కే సలీం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద లూరి రామ కోటేశ్వరరావు,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినీల విజయకేతనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో జరిగిన అపుస్మా, ఇ -అభియాస్ రాష్ట్రస్థాయిలో సంయుక్తంగా కలసి బడ్జెట్ పాఠశాలలకు నిర్వహించిన శాట్ ఒలంపియాడ్ పరీక్షలో టాపర్స్‌గా టంగుటూరు శ్రీ చైతన్య స్కూల్ చెందిన ఐదవ తరగతి విద్యార్థిని దండా వేణు శ్రీ, ఏడవ తరగతి విద్యార్థిని మందారపు కీర్తి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి టాపర్స్‌గా నిలిచి విజయ్ కేతనం ఎగరవేసిన దండా వేణుశ్రీని, మందారపు కీర్తిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎం.వి.రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ, అపుస్మా రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.జ్యోతి కుమారి ఆర్జెడి విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ చేతులు మీదుగా విజేతలను సన్మానించి మెమొంటోల్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య



హైస్కూల్ వ్యవస్థాపకులు పత్తిపాటి బ్రహ్మానందం, పాఠశాల కరస్పాండెంట్ వి.వి.రమణ, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఎన్, వెంకాయమ్మ, పాఠశాల అకడ మిక్ డైరెక్టర్వి వివి రాజసింహ, శ్రీ చైతన్య స్కూల్ టాపర్స్‌గా నిలిచి విజేత లైన దండా వేణుశ్రీని, మందారపు కీర్తిని సత్కరించి అభినందించారు.

## నాయుడు వీధిలో బీజేపీ వికసిత్ సంకల్పయాత్ర

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక నాయుడు వీధిలో శనివారం బిజెపి వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని అధికారులు చొరవ చూపాలని ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెంది తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం కింద మంజూరైన గ్యాస్ కనెక్షన్లు బిజెపి నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగినది మరియు ఆయుష్మాన్ భారత్ కార్డులను అధికారుల చేతుల మీదుగా అందజేయడం జరిగినది. బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్



పివి కృష్ణారావు పాల్గొని బిజెపి ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాహుల్, మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్, హౌసింగ్ ఏఈ చందు, సిడిపిఓ అధికారి, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థిని అదృశ్యం, కేసునమోదు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సిఎస్ పురం పట్టణం వి ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన ఏడవతరగతి చదువుతున్న వల్లెపుఅనూష అనే విద్యార్థిని గతరాత్రి నుండి కనిపించక పోవడంతో శనివారం ఉదయం కెజిబివి సిబ్బంది స్థానిక పోలీసుస్టేషనులో పిర్యాదు చేశారు. విద్యార్థిని అదృశ్యంపై జిసిడిఓ మాధవిలత శనివారం సాయంత్రం కెజిబివిని సందర్శించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిసిడిఓ తెలిపిన వివరాల ప్రకారం వల్లెపు అనూష అనే విద్యార్థిని శుక్రవారం సాయంత్రం పాఠశాల వెనుకవైపు ప్రహారీగోడ మీద ఇనుపుచువ్వలు ఉన్నా వాటిమీద గోనెసంచులు వేసి గోడదూకినట్లు తెలుస్తుందని రాత్రి విద్యార్థిని కనిపించక పోయేసరికి విద్యార్థిని కుటుంబసభ్యులకు ఫోన్ చేయగా రాలేదని తెలిపినట్లు శనివారం ఉదయం స్థానిక పోలీసుస్టేషనులో పిర్యాదు చేసినట్లు విద్యార్థిని ముందురోజు గురువారం కూడా పాఠశాల గేటుబయటకు వెళ్తుంటే సిబ్బంది లోపలికి తీసుకువెళ్లినట్లు గతంలో కూడా ఇదేవిధంగా వ్యవహరిస్తే కుటుంబసభ్యులకు తెలియజేయగా సర్దిచెప్పి పాఠశాలలో ఉంచినట్లు తెలిపి సిబ్బంది అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని సూచించినట్లు జిసిడిఓ తెలిపారు. ఇదేవిషయంపై స్థానిక పోలీసుస్టేషనులో పామూరు సీఐ రామానాయక్, యస్ఐ అనిల్ కుమార్ విచారణ చేపట్టారు.

# నేడే బహుజన ఆత్మీయ సమ్మేళనం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని మహాత్మా జ్యోతిరావు పూలే పార్కు నందు ఆదివారము సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు బహుజన ఆత్మీయ సమ్మేళనం జరుగుతుంది. రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయబడిన ఈ సమావేశానికి బహుజన నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్, అరుణ్ కుమార్ యాదవ్, హెరాల్డ్ అభిశక్త్ కుమార్, గుడిసె మహబూబ్ బాషా, బిఎల్ రామ్ నాయక్‌ను పాల్గొననున్నారు. గిద్దలూరు నియోజకవర్గం పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ముస్లిం మైనార్టీలు నాయకులు కదిలి రావాలని బహుజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సోదరులు పాల్గొని ఆత్మీయ సమ్మేళనము విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఛలో వెలిగొండ ప్రాజెక్ట్ గోడపత్రిక ఆవిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ ఛలో వెలిగొండ ప్రాజెక్ట్ గోడ పత్రికను జనసేన పార్టీ పిఎసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, ప్రకాశం జిల్లా పోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన నాయకులు యాదగిరి శివ కుమార్ నాయుడు, చాబోలు ఫణీంద్ర, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# షర్మిలకి నాగలి అందజేసిన పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలకి నాగలిని పిసిసి జనరల్ సెక్రెటరీ పగడాల రంగస్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కలిసి అందచేశారు. గిద్దలూరు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పోతంశెట్టి తిరుపాలయ్య, జానకి రంగనాయకులు, షేక్ జమాలు, సింగంశెట్టి నాగరాజు, పెనగనూరు వెంకటేశ్వర్లు, కైప నాగిరెడ్డి పిక్కిరి నాగేశ్వరావు, సట్టి నెమలిగుండం, నల్లపోతుల పాండు, కాంగ్రెస్ నాయకులు, ఒంగోలు బయలుదేరి వెళ్లి కలిసిన నాయకులు ఉన్నారు.

# కరణం వెంకటేష్‌చే వాలీబాల్ పోటీలు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు చేతుల మీదుగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో శనివారం కరణం వెంకటేష్ బాబు రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నిపేందుకు పోటీలు దోమదపడతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, గవిని సాంబయ్య, గవిని కోటి, రవి, గవిని ప్రసాద్, గవిని రామకృష్ణ, కీర్తి వెంకటరావు, దబ్బకూటి సుబ్బయ్య, చీదరబోయిన శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సై వెలగ మహేష్‌కు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికాగార్గ్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధినిర్వహణలో అంకితభావం



కలిగి అత్యుత్తమ సేవలు అందించిన విషయములో ప్రత్యేక అవార్డు, ఉత్తమ సేవాపత్రం అందుకున్న గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెలగ మహేష్‌ని కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ జగన్ పాల్, సిస్టర్ బ్లెస్సీ పాల్‌లు మర్యాద పూర్వకముగా కలిసి పూలమాల వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.

# జిల్లాలో కొత్తగా 204 పీఓఎస్ యంత్రాలను ఏర్పాటు

## - జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణ రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పాత జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు గ్రామ పంచాయతీల వద్ద కొత్తగా పాయింట్ ఆఫ్ సేల్(పిఓఎస్) మిషన్లు ఏర్పాటుకు, ఆన్లైన్ చేయు ప్రక్రియాపై పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ మన జిల్లాకు 156 గ్రామ పంచాయతీలకు గాను 204 పి.ఓ.ఎస్ యంత్రాలు గవర్నమెంట్ నుంచి సప్లై చేయబడినవి. శనివారం మూడు వేళ జనాభాపై చిలుకు గల గ్రామ పంచాయతీ కార్యదర్శులకు టి.దివాకర్, ఎస్.బి.ఐ స్టేట్ టెక్నికల్ ఇంచార్జి వారచే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అలాగే అన్నీ గ్రామ పంచాయతీలలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని, తద్వారా గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరగదని జిల్లా పంచాయతీ అధికారి వారు తెలిపారు. ఇంటి పన్నులు మరియు ఇతర పన్నులను నగదు రహిత లావాదేవీల రూపంలో వసూలు చేయాలని ఆదేశించారు., ఇప్పటికే 729 గ్రామ పంచాయతీలలో క్యూఆర్ కోడల ద్వారా నగదు రహిత లావాదేవీలు జరుగుతున్నాయి అని తెలిపారు. తద్వారానే నగదు రహితంగా ఉండాలని అవినీతి అవకాశం ఉండదని, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం ఉంటుందని






తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ పరిపాలన అధికారి ఎన్.శివప్రసాద్, డిపిఆర్‌సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఏ.రమేష్, పంచాయతీ కార్యదర్శులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద వివోఏల ఆందోళన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం డిఆర్‌డిఏ వైకెపి మండల పరిధిలోని వివోఏలు ఆందోళన చేసి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని నినాదాలు చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో ఆఫీస్ రూమ్‌లో ఎంపీడీవో తోట చందనను కలిసి తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీలలో విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి వివో ఎల ధర్నా, వంట వార్పు కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వివోఎల మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని కోరారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చేసి గ్రూప్ ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలని కోరారు. వీటితోపాటు వివో ఏల సంఘం చేసిన పది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు డీకేఎం రఫీ, రూబెన్, వివో ఏలు రంజాన్ బి, కాశింబి, జ్యోతి, సరళ, శైలజ, దివ్యలతో పాటు మండలంలోని వివిధ గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

పొదిలి,మేజర్‌న్యూస్: ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల శనివారం ఒంగోలులో నిర్వహించే బహిరంగ సభకు మార్కాపురం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు.స్థానిక తోల్లమడు వద్ద నుండి నియోజకవర్గ



కాంగ్రెస్ శ్రేణులు సుమారు 20 వాహనాల్లో రాలీగా ఒంగోలు బయలు దేరారు.ఈ సంధర్భంగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయ కర్త సయ్యద్ జావిద్ అన్వర్,అబ్దుల్ సలార్,పొదిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నసరుద్దీన్‌లు మాట్లాడుతూ వైఎస్ షర్మిల రాకతో ఏపిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.అందుకోసం రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పేర్కొన్నారు.షర్మిల బహిరంగ సభకు తరలి వెళ్ళిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాసి సుబ్బారావు,బాబు,కొత్తపులి వెంకటేశ్వరరెడ్డి,గాలి వెంకట రామిరెడ్డి,బడే సాహెబ్,బగ్గు రామిరెడ్డి,శీలం రామకృష్ణారెడ్డి,ముల్లా బాజీ,నూతలపాటి దేవరాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు.

# నిబంధనలు పాటించి నడపాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వాహనాలను చోధకులు నిబంధనలు పాటిస్తూ నడపాలని ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు సూచించారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద శనివారం ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు సీఐ శేషగిరిరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎక్కడబడితే



అక్కడ వాహనాలు నిలుపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. యూనిఫాం ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పని సరిగా ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై గోపి, ఏఎస్‌ఐ సుబ్బారావు, కానిస్టేబుల్ స్టీఫెన్ ఇతర పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని మండల బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గోశాల శ్రీను అన్నారు. మండంలోని వాడరేవు గ్రామంలో శనివారం టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల శ్రీను మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచనల మేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవిషత్తుకు బాబు గ్యారంటీ కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేస్తున్నానని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నాడు.



# గుర్రం మోహనరావు బియ్యం బస్తాలు అందజేత

చీరాల, మేజర్‌న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు అయిన గుర్రం మోహనరావు ఆర్థిక సాయంతో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం బస్తాలను అందజేశారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం గుర్రం మోహనరావు ఆర్థిక సాయంతో సమకూర్చిన బియ్యం బస్తాలను కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి రామస్థంభంలో పేదలకు అన్నదానం నిమిత్తం బియ్యం బస్తాను అంద జేశబూరు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతనిధులు గుర్రం మోహనరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురు ప్రసాద్, అమరా వీరాంజనేయులు, మధుసూధనరావు, శీరాం రమేష్, గుర్రం రాఘవ రావు, షేక్ దరియా సాహేబ్, చెంగలరాయుడు, రవి, శ్రీకృష్ణ, ప్రసాద్, సుభాషిణి, రవి చంద్ర, జీవై ప్రసాద్, కృష్ణమూర్తి, శివాంజనేయప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, బధరీనాద్ తదితర వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# టిడిపి గెలుపు లక్ష్యంగా కృషిచేయాలి

## - క్లస్టర్, యూనిట్, బూత్ సమావేశంలో నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు తెలుగుదేశం ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాల గురించి రాష్ట్రానికి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వ ఆవశ్యకతను గ్రామాలలో సమన్వయంగా కలిసి ప్రజలకు వివరించి తెలుగుదేశం గెలుపు లక్ష్యంగా కృషిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు సూచించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ నమోదు, టిడిపి యాప్, కుటుంబ సాధికార సారథుల కర్తవ్యం, ఎన్నికల ప్రక్రియ విధానం గురించి వివరించి తెలుగుదేశం అధిష్ఠానం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, కుటుంబ సాధికార సారథులు, పోల్ మేనేజ్మెంట్ సమన్వయంగా భాద్యతగా పనిచేసి టిడిపిని అభివృద్ధి చేసి భారీ మెజారిటీ సాధించడానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, సీనియర్ నాయకులు యన్.సి. మాలకొండయ్య, క్లస్టర్ ఇంచార్జిలు షేక్ రజ్జాబ్ బాషా, షేక్ అబ్దుల్లా, యూనిట్, బూత్ ఇంచార్జిలు, సాధికార సారథులు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ప్రసన్న ఎంపిక



కనిగిరి, మేజర్‌న్యూస్: గత ఏడాది నవంబర్ నెల 18, 19, 20వ తేదీలలో గుంటూరు జిల్లా కాకానిలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ 14 సంవత్సరముల బాలికల సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన దిరిశవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె ప్రసన్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయుడు ఎన్.జ్యోతి బాబు తెలియజేశారు. సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన కె.ప్రసన్న ఫిబ్రవరి మూడవ తేదీ నుండి చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీలకు ఎంపికైన కె.ప్రసన్నను, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.జ్యోతి బాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# పాలస్తీనా ప్రజలకు పూర్తి స్వాతంత్ర్యం ప్రకటించాలి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: తీవ్రవాదం పేరుతో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనా ప్రజలను నరమేధం చేస్తున్న ఉగ్రవాద దేశం ఇజ్రాయిల్ దేశంపై ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజే) ఇచ్చిన తీర్పుతో ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజలపై చేస్తున్న అకృత్యాలు బయటి ప్రపంచ దేశాలకు తెలియవచ్చింది. అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ప్రపంచంలోని న్యాయ ప్రియులకు కొండంత ఊపిరినిచ్చింది. ఇప్పటివరకు పశ్చిమ దేశాల లాబీయింగ్‌లో ఉన్న ప్రపంచ మీడియా చేసిన అసత్య ప్రచారానికి ఫుల్ స్టాప్ పడినట్లయింది. న్యాయం చేయడంలో ఐక్యరాజ్యసమితి విఫలం అయినా నేపథ్యంలో ఎవరు చేయని సహాసం చేసి ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలను సాక్ష్యధారలతో సహా అంతర్జాతీయ కోర్టుకు తీసుకుని వెళ్లి శభాష్ అనిపించుకున్న సౌత్ ఆఫ్రికా దేశానికి చూసి ప్రపంచం సమాజం గర్వ పడుతుంది. ప్రపంచ పెత్తందారు ఐన అమెరికా కనుసన్నల్లో ఉండి ప్రపంచంపై పెత్తనం చేస్తూ, ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనా ప్రజలను బానిసలుగా మార్చి, చిన్న పిల్లలు, స్త్రీలు, ముసలివారిపై బాంబు దాడులు చేస్తూ యుద్ధ నీతిని మరచి దాదాపు ముప్పై వేల మందిని పొట్టనబెట్టుకున్న ఇజ్రాయెల్ బాంబు దాడులను ఆపి, వారికి కావలసిన మెడికల్, భోజన వసతి కల్పించి, ఆ దేశ అద్యక్షుడు నేతాన్యాహుని ఉరిశిక్ష వేసి, దీనికి వంత పాడిన అమెరికా, బ్రిటన్ దేశాలపై పూర్తి ఆంక్షలు విధించి, వెంటనే పాలస్తీనా ప్రజల చిరకాల వాంఛ ఐన స్వేచ్ఛ, స్వతంత్ర్యాలు ఇచ్చి వారి దేశాన్ని వారికి ఇప్పించి న్యాయం చెయ్యాలని అంతర్జాతీయ సమాజాన్ని మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ వల్లనే

ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లాయర్పేట కార్యాలయంలో రాష్ట్ర సాధికారిక కమిటీ సభ్యులు టీవీ శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ వలననే జరిగింది అలాగే రానున్న ఎన్నికల సంగ్రామంలో చంద్రబాబు నాయుడు మరియు మన దామచర్ల జనార్దన్ భారీ ఎత్తున ఘన విజయం సాధిస్తే వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు ఎంతో అభి వృద్ధిజరుగుతుందని తెలియచేశారు. అలాగే అతి త్వరలో మన బ్రాహ్మణ రాష్ట్ర సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సదస్సు భారీ ఎత్తున జరుపుతామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ జిల్లా సమన్వయకర్త కుసుమ కుమారి మాట్లాడుతూ ఈ రోజున ప్రతి బ్రాహ్మణ కుటుంబం మన రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ తరపున లబ్ధి పొందుతున్నది అంటే అది చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ఏ కారణమన్నారు.

జిల్లాలో మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబానికి లబ్ధి చేకూర్చారు, బ్రాహ్మణ విద్యార్థులను విదేశీ చదువుకు పంపిన ఘనత దామచర్ల జనార్దన్ కే దక్కుతుందన్నారు. స్వయం ఉపాధి కింద బ్రాహ్మణ డ్రైవర్లను సొంత కార్ల డ్రైవర్లుగా మార్చిన ఘనత కూడా దామచర్ల జనార్దన్ దే కావున దామచర్ల జనార్దన్ ని జిల్లా ప్రజలందరూ భారీ ఎత్తున భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. రాష్ట్రంలో బ్రాహ్మణోత్తములలో మన తెలుగుదేశం పార్టీ తరఫున ఒక



ఎమ్మెల్సీ రెండు ఎంఎమ్మెల్యేల ను ఇవ్వవలసిందిగా త్వరలో చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం ఇవ్వబోతున్నామని తెలిపారు

ఆంధ్ర కేసరి సేవా పరివార్ గౌరవ అధ్యక్షులు పొన్నలూరి శ్రీనివాస్ ఫణి మాట్లాడుతూ స్థానిక ఒంగోలులోని ప్రకాశం పంతులు విగ్రహం అలనాడు తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందని అలాగే ఆరోజు విగ్రహానికి స్థలం కేటాయించింది కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనేనని అన్నారు. అలాగే కొంతమంది ఈ విగ్రహానికి ఆ కార్యక్రమానికి కొత్త రంగులు పులిమి తామేదో చేసామని చెప్పుకుంటున్నారని అది కరెక్టు కాదని అన్నారు అతి త్వరలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహనీయులు పీవీ నరసింహారావు విగ్రహం మన ఒంగోలు పట్టణంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా మరియు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాశీబాబు మరియు మాజీ హిందూ ధర్మ రక్షణ డైరెక్టర్ మరియు ఆదిశంకరాచార్య హిందూ ధర్మ ప్రచార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు 28వ డివిజన్ టిడిపి నాయకులు కొణిజేటి వినయ్ కుమార్, మురళీకృష్ణ మరియు మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

అద్దంకి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీసిపిఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో స్టిక్కర్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన



కర్ణాటక, తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాలలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారని మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ రద్దుచేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. కేవలం రెండు శాతం ఓట్లతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అధికారం కోల్పోయారని ఇకనైనా మన ప్రభుత్వం కళ్ళు తెరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామా నాగేశ్వరరావు, మల్లికార్జున్, ప్రసాద్, నజీర్, కరీమున్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల మోటను సందర్శించిన రాష్ట్ర కిసాన్ మోర్చా



గిద్దలూరు, మేజర్లున్యూస్: గుండ్లమోటును సందర్శించిన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి గిద్దలూరు మండలం గుండ్లమోటు డ్యాముకి తెలుగు గంగా కెనాల్ ( కర్నూలు జిల్లా గాజులపల్లె )ను కలపడం వలన ఇక్కడ గిద్దలూరు పట్టణం మరియు మండలంలోని 14 గ్రామాలకు సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా జరుగుతుంది. 1500 ఎకరాల సాగునీరు అందుతుంది అలాగే గిద్దలూరు పట్టణంలో సగిలేరుకు వర్షములు వచ్చినప్పుడు నీరు ఆగడానికి చెక్ డాములు నిర్మించడం వలన గిద్దలూరు పట్టణ ప్రజలకు ఇబ్బందులు ఉండవు జల శక్తి మంత్రికి గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి విన్నప పత్రము ఇవ్వడం జరిగింది. గత కొంతకాలంగా ప్రాజెక్టు తూములకు తూట్లు పడడం వలన నీరు ఉన్నప్పుడు వృధాగా పోతున్నాయి కావున తూముల గుండా నీరు రాకుండా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు రూలర్ అధ్యక్షుడు కాకనురు తిరుపాల రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శీలం అంకిరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టమల్ల పుల్లయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా పరిశీలించడం జరిగినది.



# రా కదలిరా సభకు భారీగా తరలిరావాలి

## - ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని తో సమావేశం లో పాల్గొన్న చిలకపాటి

కందుకూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ఎస్‌విజి ఎస్ కళాశాల మైదానం లో నిర్వహిస్తున్న రా కదలిరా సభకుప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగాతరలిరావాలని బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధు బాబు కోరారు. ఉదయగిరి నియోజకవర్గం, దుత్తలూరు మండల పరిశీలకులు గా వున్న బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధు బాబు కలిగిరి లోని తెదేపా కార్యాలయంలో జరిగిన ఉదయగిరి నియోజకవర్గ రా కదలిరా సభ జన సమీకరణ సమావేశం లో మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావుతో కలసి పాల్గొన్నారు. దుత్తలూరు మండలం నుండి పెద్ద ఎత్తున చంద్రబాబు సభ కు తరలి రావాలానీ మండల నాయకులతో కలసి సమీక్ష నిర్వహించారు. నెల్లూరు సభకు వెయ్యి మందికి పైగా హాజరయ్యేలా వివిధ గ్రామాల నాయకులకు వాహనాలను సమకూర్చారు. నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు చెంచల బాబు యాదవ్, దుత్తలూరు మండల తెదేపా అధ్యక్షులు వెంకట రత్నం, మండల నాయకులు, నెల్లూరు పార్లమెంట్ యాదవ సాధికార సమితి కన్వీనర్ రవీంద్ర బాబు, మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున, క్లస్టర్ ఇంఛార్జి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివ మనీషాకి రోటరి క్లబ్ ల్యాప్‌టాప్ అందచేత

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద ఇంజనీరింగ్ విద్యార్థిని శివ మనీషాకి రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ సైనిక్ పురి ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్ బహుక రించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కిషోర్ సెక్రటరీ



గోపాలకృష్ణ, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, నాదెళ్ల శ్రీను పాల్గొ న్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ సైనిక్ పురి ఆధ్వర్యంలో డిఆర్‌ఆర్‌యం మునిసిపల్ హైస్కూల్‌లో ప్రకృతి పరిరక్షణ కోసం 9, 10 తరగతి బాలురకు గ్రీన్ కలర్ టీ షర్ట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కిషోర్ సెక్రటరీ గోపాలకృష్ణ, లక్ష్మీ నారాయణ శ్రీనివాస్ మురళీ కృష్ణ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణ

అద్దంకి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు మరియు రిటైల్ ధరలపై ఈనెల 29 నుంచి 31 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి ఒకటో తారీఖున జన్ కో టారిఫ్ మీద విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబడుతుందన్నారు. సింగరకొండ రహదారిలోని విద్యుత్ శాఖ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కానీ లేదా కార్యాలయంలో కానీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలిపి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## మెరైన్ పోలీస్ స్టేషన్‌కి రోటరీ క్లబ్ 6 హ్యాండ్ సెట్ మైకులు అందచేత

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: స్థానిక మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ సైనిక్ పురి ఆధ్వర్యంలో 6 హ్యాండ్ సెట్ మైకులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్



చుండూరు కిషోర్ సెక్రటరీ కోగంటి గోపాలకృష్ణ, సీనియర్ రొటేరియన్స్ బండారు లక్ష్మీ నారాయణ, కొణిదల శ్రీనివాసరావు, నాదెళ్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ సురేష్, సైనిక్ పురి ప్రెసిడెంట్ శారద, అసిస్టెంట్ గవర్నర్ శ్రీహరి, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



వేగేశన ఫౌండేషన్, బాపట్ల శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు. (మరియు) ఎ జిల్లా అంథత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సూర్యలంక రోడ్ లోని టి.డి.పి. పార్టీ ఆఫీస్ ప్రక్కన టౌన్ హాల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడును.

ఈ శిబిరం నందు పిల్లలకు, పెద్దలకు మరియు వృద్ధులకు వైద్య సంప్రదింపులు ఇవ్వబడును. ఎంపిక చేసినవారికి కంటిలోపల అద్దం (10 ఎల్) అమర్చే శస్త్ర చికిత్స, భోజనం మరియు వసతి సౌకర్యం ఉచితంగా సమకూర్చటం జరుగుతుంది. ప్రయాణ సౌకర్యం ఉచితం. మీరు ఆసుపత్రికి వచ్చేటప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి రావలెను. మరియు అదనంగా ఒక జత బట్టలు తెచ్చుకొనవలెను. శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న వారందరూ పునః పరీక్ష కొరకు అదే శిబిరం వద్దకు నిర్దేశించిన తేదీలో హాజరుకాగలరు. ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం మరియు ఉబ్బసం వంటి వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా అర్హులైన వైద్యుని ద్వారా శస్త్ర చికిత్సకై అర్హత ధ్రువపత్రం తీసుకుని అవసరమైన మందులతో పాటు రావలెను. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకొన్నయెడల సంబంధిత రికార్డులు క్యాంప్ వద్దకు తప్పక తీసుకురాగలరు. పిల్లలకు సాధారణ కంటి సమస్యలు, మెల్లకన్ను, శుక్లము, కంచి నుండి నీరు కారుట మరియు దెబ్బలవలన సంభవించిన నల్లగుడ్డు సమస్యలు వాటికి ఉచితంగా వైద్య సేవలు అందించబడును. శిబిరం వద్దకు వచ్చేవారు ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, ఓటరు కార్డు, జిరాక్స్ కాపీ మరియు కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ తీసుకురావలెను.

ఈ సదవకాశమును బాపట్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ వినియోగించవలసినదిగా కోరారు.

వివరాలకు : శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని, గుంటూరు. ఫోన్: 9666677504, 0863-2347800

# దర్శి అభివృద్ధి శూన్యం...!!



- హామీల అమలలో నేతలు విఫలం
- తాగునీటి సమస్యతో అల్లాడుతున్న జనం
- సమగ్రమైన డ్రైనేజీ వ్యవస్థ లేదు
- అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు
- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలి
- జనసేన నాయకులు గరికపాటి వెంకట్

దర్శి, మేజర్‌న్యూస్ : గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారని దర్శి నియోజకవర్గం జన సేన నాయకులు గరికపాటి వెంకట్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కనీసం ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడంలోనూ విఫలమైందని ధ్వజమెత్తారు. జిల్లా వ్యాప్తంగా ఏ ప్రాంతంలో చూసినా గ్రామీణ ప్రజలు గుక్కెడు నీటి కోసం తల్లడిల్లుతున్నారని, పట్టణాల్లో కన్నా గ్రామాల్లోనే ఈ సమస్య అధికంగా కన్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు సమగ్రమైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటి సమస్యతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఓ, డీఎస్పీ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తీవ్రమైన నీటి సమస్య ఉండటం వల్ల ఇటు ప్రజలు, అటు రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇరవై, ముప్పై సంవత్సారాల క్రితం జనాభా చాలా తక్కువగా ఉండేదని, అందువల్ల అప్పుడు నీటి ఎద్దడి పెద్దగా లేదన్నారు. ప్రస్తుతం జనాభా ఎక్కువగా పెరిగిపోయిందని, దర్శి నియోజక వర్గంలో ఉన్న చెరువులు కూడా అడుగంటి పోయాయన్నారు. దర్శి నుంచి నీటిని తీసుకుని వచ్చి చెరువులను నింపటం, లేక వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటిని కేటాయించటం వల్ల ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని, దీనివల్ల దర్శి భవిష్యత్తు బాగుంటుందని జన సేన నాయకులు గరికపాటి వెంకట్ సూచించారు.

**మురుగుదొడ్లు లేక ఇబ్బందులు...**

దర్శి పట్టణంలో మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా నీటి పథకాలను పెంచి సక్రమంగా నీటి సరఫరా అయ్యే చర్యలు చేపట్టాలని జన సేన నాయకులు గరికపాటి వెంకట్ కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలని, సమ్మె కాలానికి సంబంధించిన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారిపై తదుపరి శిక్షార్హత చర్యలు తీసుకోకుడదన్నారు.

**ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలి...**

దర్శి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని దర్శి నియోజకవర్గం జన సేన నాయకులు గరికపాటి వెంకట్ డిమాండ్ చేశారు. ప్రధాన రోడ్లకు ఇరువైపుల వాహనాల నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణమవుతోందన్నారు. రోడ్లకు ఇరువైపుల మురికి కాల్వలు పూడ్చి చిరువ్యాపారాలు బడ్డీ కొట్లు నిర్వహిస్తుండడంతో ప్రయాణికులు వాటి ముందు బండ్లు ఆపి వెళ్లడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య జఠిలమైంది. దీంతో రోడ్లు కుచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని, ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు తొలిగే వీలులేక ట్రాఫిక్ నిలచిపోతోందని తెలిపారు.

దర్శి-కురిచేడు రోడ్డులో రోడ్డుకు ఇరువైపుల ఆక్రమించి వ్యాపారులు బండ్లు ఏర్పాటు చేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. లంకోజనపల్లి రోడ్డులో రోడ్డుపైనే ఇరువైపులా వందలాది మోటార్‌సైకిళ్లు పెట్టటంతో వాహనాల రాకపోకలకు వీలులేకుండా పోతోందని చెప్పారు. దర్శి-పొదిలి రోడ్డు, దర్శి-అద్దంకి రోడ్లు కూడా ఇదే పరిస్థితి నెలకొందని, దుకాణాల యజమానులు అడ్డగోలుగా మురికి కాల్వలపై శ్లాబులు వేసి ఆక్రమించి ముందుకు జరిపడంతో పాటు రోడ్డు అంచుల్లో తోపుడు బండ్లు పెట్టుకునేందుకు అద్దెలకు ఇస్తున్నారని ఆరోపించారు. రోడ్లపై అడ్డగోలుగా వాహనాలు పెడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోందని తెలిపారు.

**పార్కింగ్ స్థలం లేక వాహనదారులు ఇబ్బందులు....**

ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు వాహనాలు ఎక్కడ నిలుపుకోవాలో అర్థంకాక రోడ్లపైనే పెట్టి పట్టణంలో పనులు చూసుకునేందుకు వెళ్తున్నారు. వారు మళ్లీ వాహనాలు తీసుకునేంత వరకు రోడ్లపై అడ్డంగా అలాగే ఉంటున్నాయన్నారు. పార్కింగ్‌స్థలం లేకపోవటంతో ప్రజలు రోడ్లపై బండ్లు పెట్టి వెళు న్నారని, నగర పంచాయతీ అధికారులు పార్కింగ్‌స్థలం ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య చాలావరకు తీరుతుందన్నారు. గతంలో అనేకసార్లు పార్కింగ్ ఏర్పాటు కోసం స్థల సేకరణకు అధికారులు ప్రయత్నించినప్పటికీ కార్యరూపం దాల్చలేదని, అధికారులు ఇప్పటికైనా స్పందించి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని జన సేన నాయకులు గరికపాటి వెంకట్ డిమాండ్ చేశారు.

## దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి



జరుగుమల్లి, మేజర్ న్యూస్ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకార ఎంతో అవసరమని కామేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ పేర్కొన్నారు శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో పాఠశాలకు పూర్వ విద్యార్థులతో పాటు గ్రామ సర్పంచ్ కలిసి పాఠశాలకు బహుకరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం కు గ్రామ పెద్దలు పోటీ పెదబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ ఈ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు పొందిన పాఠశాల అని మరోసారి గుర్తు చేశారు ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థి త్రిబుల్ ఐటీ సీట్లు సాధించి మరో కొంత మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మంచి ర్యాంకులు సాధించిన ఈ పాఠశాలకు ఒక చరిత్ర కూడా ఉందని పెదబాబు తెలిపారు కావున కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ప్రతి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులకు పలు అవగాహన కల్పించడం జరిగిందన్నారు శనివారం ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిని రావూరి ప్రసన్న పాఠశాలకు 65 వేల రూపాయలు విలువచేసే రెండు కూలింగ్ వాటర్ బాక్సులను పాఠశాలకు బహుకరించారు మరో పూర్వ విద్యార్థిని కుమారి 15 వేల రూపాయలు విలువచేసే 26 కుర్చీలు మరియు దాచర్ల వెంకటేశ్వర్లు మరియు దాచర్ల వెంకటేశ్వర్లు స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు జ్ఞాపకార్థం కింద 14 గోడ గడియారాలు ఆ గ్రామ సర్పంచ్ షేక్ మనిషా బాషా పాఠశాలకు 30 వేల విలువచేసే 50 కుర్చీలు పాఠశాలకు బహుకరించినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఎం సి చైర్మన్ కే పూర్ణ చంద్ర రావు పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ శాస్త్రి ఎన్సీసీ ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమం గ్రామ పెద్ద పోటు పెద్ద బాబు చే ఈ కార్యక్రమం ప్రారంభించినట్టు హెచ్‌ఎం తెలిపారు

## మాజీ ఎంపీపీ బలరాం రెడ్డి ని కలిసిన దద్దాల

హనుమంతుని పాడు, మేజర్ న్యూస్ : కనిగిరి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి న దద్దాల నారాయణ యాదవ్ గారు శుక్రవారం హనుమంతుని పాడు మండలం మాజీ ఎంపీపీ గాయం



బలరాం రెడ్డి ఈశ్వరమ్మ ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి లను కలసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కనిగిరి ఎమ్మెల్యేగా గెలిపించారని జగనన్నకు గిఫ్టుగా ఇవ్వాలని కోరారు అనంతరం బలరాం రెడ్డి దద్దాల నారాయణ యాదవ్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కనిగిరి వైఎస్‌ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ సేవలు అభినందనీయం

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు న్యూట్రీషన్ ఫుడ్, నిత్యావసరాలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ ఆధ్వర్యంలో ఒంగోలులో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు న్యూట్రీషన్ ఫుడ్, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఒంగోలులోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి లెక్చరర్ కె.రాజ్‌కిరణ్, కారంశెట్టి వెంకటేశ్వరరావు(శ్రీను)లు ముఖ్య అతిథులుగా హాజరైన చిన్నారులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలను అభినందిం చారు. ఈ సందర్భంగా మక్కెన థామస్ మాట్లాడుతూ నా మూతృమూర్తి అయిన మక్కెన మరియ రోజి వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ కో ఆర్డినేటర్ జయలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

# సూర్య నమస్కారాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

## ఫిబ్రవరి 15న 3 వేల మంది విద్యార్థులతో సూర్యయజ్ఞం

## జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సూర్య నమస్కారం వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా ఒంగోలు నగరంలో సుమారు 3 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సూర్య యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, విద్యా శాఖ, పోలీసు, రవాణా శాఖల అధికారులతో సమావేశమై, సూర్య నమస్కారం వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ వరల్డ్ రికార్డ్ నమోదులో భాగంగా ఒంగోలు నగరంలో 2024, ఫిబ్రవరి 15వ తేదీన సుమారు 3వేల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహిస్తున్న సూర్య యజ్ఞం కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న జిల్లాలోని ఒంగోలు, కొత్తపట్నం, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాలకు సంబంధించిన 35 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 3 వేల మంది విద్యార్థులతో ఒంగోలు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు సూర్య నమస్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార కార్యక్రమంలో పాల్గొను విద్యార్థులు 108 రౌండ్ల సూర్య నమస్కారాలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరగు 4 మండలాలకు చెందిన విద్యార్థుల నమోదు ప్రక్రియను ఈ ఫిబ్రవరి 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. కార్యక్రమం జరిగే రోజున మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 4 మండలాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేం దుకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం న్యాయ నిర్ణేతలుగా అయుష్ శాఖకు చెందిన అధికారులను, జాతీయ స్థాయి యోగా ప్రముఖులను ఆహ్వానించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేంత వరకు వీడియో రికార్డింగ్ ఏర్పాట్లుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి సుబ్బారావు, డీటీసీ సుశీల, ట్రాఫిక్ డి.ఎస్.పి విక్రమ శ్రీనివాస్, ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వనజ, పతంజలి శ్రీనివాస్, వివిధ స్కూల్స్, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి పోరాడుదాం

## అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని,వైసీపీ అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడదామని అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ జనసేన నేతలకు సూచించారు.శనివారం చిలకలూరిపేట లోని ఎమ్మెల్యే స్వగృహం నందు బల్లికురవ మండల జనసేన నేతలు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ల సారథ్యంలో రూపొందించిన 11 అంశాల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని,ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని గుర్తిస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ముందుకు వెళ్లామని సూచించారు. ప్రజల కష్టనష్టాల్లో తోడుగా నిలిచి, అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవస్థలను ఉపయోగించుకొని వైసీపీ చేస్తున్న దాష్టీకాలను రెండు పార్టీల కలిసి ఉమ్మడిగా ఎదుర్కొంటేనే బలమైన సమాధానం చెప్పగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెండు పార్టీల మధ్య సున్నితమైన అంశాల్లో వివాదాలు సృష్టించడానికి వైసీపీ సిద్ధంగా ఉందని, సోషల్ మీడియాను వాడుకొని లేనిపోని అపోహలు రేపేలా వైసీపీ చూస్తోందని సమావేశాల్లో కొందరు ప్రస్తావించారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదాస్పద అంశాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత,పార్టీల అధినాయకత్వం సూచనల మేరకు మాత్రమే స్పందించాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కలసికట్టుగా ఎదుర్కోవాలని, ఇరు పార్టీల నేతలు ఓటరు జాబితా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూలి బాలకృష్ణ, మురగొండి పూర్ణ, కొండ, ఏలూరి రాజు, గణప మురళి, వల్లంశెట్టి శ్రీను, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి







బల్లికురవ మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాల్లో శనివారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ వాళ్ళ కుటుంబాలను పరామర్శించారు. ముందుగా బల్లికురవ మండలం వైదన గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మేడ వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా వారి పార్థీవదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొమ్మినేని వారి పాలెం గ్రామంలో వెల్లలచెరువు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించారు.

అదేవిధంగా కొమ్మినేని వీరయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వీరయ్య మృతిపట్ల కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కీర్తిపాటి మస్తాన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బల్లికురవ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య భార్య అనురాధ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నక్కబొక్కలపాడు బొల్లా సుందర్ రావు దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1065 స్వయం సహాయక సంఘాలకు,9407మంది సంఘ సభ్యులకు 8 కోట్ల 6 వేల రూపాయల మెగా చెక్కును మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ ను సందర్శించి స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన టెక్స్టైల్స్, హ్యాండీక్రాప్స్ ( లెదర్ పప్పెట్స్ & లెదర్ ల్యాంప్స్) జువెలరీ, ఆహార పదార్థాలు స్టాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. పట్టణ ప్రగతి యూనిట్‌ను శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సంఘసభ్యులు, పార్టీ నాయకులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శనను సంఘ సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ చలంచర్ల బాలమురళీకృష్ణ,మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్ కో-ఆప్షన్ సభ్యులు వార్డు కౌన్సిలర్లు మెప్మా సీఎంఎం కే.ఎలీషా బాబు సిఓ కే .కటాక్షం టిఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు, భాగ్యలక్ష్మి డిఇఓ రెహ్మాన్ ఆర్పీలు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# విద్యతోపాటు సేవ గుణం అలవార్చుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు సేవ గుణం అలవార్చుకోవాలని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ మేడికొండ శ్రీనివాసరావు కోరారు. శంకరాపురం గ్రామానికి చెందిన సత్య నారాయణ ప్రసాద్ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ఆ యువకుడికి బ్లడ్ కాన్సర్‌తో బాధ పడుతున్నాడు. హైదరాబాద్ లోని బసవ తారకం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. సత్యనారాయణకి రూ.22వేలు ఆర్థిక సహాయంను మేడికొండ శ్రీనివాసరావు అందచేశారు.